రాగం : తాళం : గానం :
రచన : శ్రీ సుధామ సంగీతం : కె. రామాచారి

# 72. బాధ్యత

ప || బాధ్యత తెలిసిన బాలలం భావి ప్రపంచ పౌరులం
రేపటి కోసం నేడే విరిసిన మానవత్వపు వెలుగులం || బాధ్యత ||

చ || 1 సుజలాం సుఫలాం సస్యశ్యామలం సమస్త భూమి కావాలంటు
చెట్టు చేమలను పశుపక్షులను పరిరక్షించే హరిత యోధులం || బాధ్యత ||

చ || 2 ఆకలి నిద్రా తీరేటందుకు విద్యావైద్యం పొందేటందుకు
అన్ని వేళలా పిల్లల హక్కులు ఆడుతు పాడుతు సాధిస్తాం || బాధ్యత ||

చ || 3 కమ్మని కలలకు శ్రీకారం ప్రగతి వేదికకు ఆకారం
మేము కూర్చిన మానవహారం స్వర్ణ భారతికి సుమహారం || బాధ్యత ||